**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.28.09.2018.**

# <u>కూతురిపై కిరోసిన్ పోసి చంపడానికి ప్రయత్నించిన కేసులో తండ్రికి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.790/2013 సెక్షన్ 307 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన **విజయవాడ, మొగల్‌రాజపురం, నిమ్మతోట సెంటర్‌కు చెందిన బాలబొమ్మల సీతారామయ్య(42)**కు ది.28.09.2018న మహిళా సెసన్స్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితులకు 10 సంవత్సరాల కఠినకారగార జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమాన విధిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, మొగల్‌రాజపురం, నిమ్మతోటకు చెందిన బాలబొమ్మల వరలక్ష్మీకి పై నిందితుడు అయిన సీతారమయ్య భర్త వీరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం సీతారమయ్య మధ్యానికి బానిసై బాగా తాగివచ్చి తన భార్యను మరియు పిల్లలను ప్రతిరోజు కొడుతుండగా ది.07.11.2013వ తేది రాత్రి 10.00 గంటల సమయంలో తన రెండవ కుమార్తె అయిన దుర్గాభవానీ(12 సం॥)లను పై నిందితుడు ఎవరితోనో ఫోన్ మాట్లాడుతుందని అనుమానంతో ఇంటిలోని కిరోసిన బాటిల్‌లోని కిరోసిన్ దుర్గాభవానీపైన పోసి నిప్పంటించడం జరిగింది. అంతట వరలక్ష్మీ తన కూతురిని గుంటూరు హాస్పటల్‌లో జాయిన్‌చేసి చికిత్సచేయించడం జరిగింది. తన కుమార్తెను తనభర్త చంపడానికి ప్రయత్నించాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐ శ్రీ గంగరాజు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడంజరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన **విజయవాడ, మొగల్‌రాజపురం, నిమ్మతోట సెంటర్‌కు చెందిన బాలబొమ్మల సీతారామయ్య(42)**పై కేసు నిరూపించ బడటంతో, మహిళా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి ఎమ్.బబిత గారు, ఈ రోజు అనగా ది.28.09.2018న నిందితునకు 10 సంవత్సరాల కఠినకారగార జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమాన విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 11 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---